GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

Spot Speed NEWS
T MEDIA
న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
APGVB రోడ్, మామిళ్ళగూడెం, ఖమ్మం. సెల్ : 8919710365
మా సేవలు : ఉపన్యాసాలకు పాయింట్లు,
ప్రెస్ నోట్స్, ప్రత్యేక సంచికలు, యాడ్ డిజైన్స్, పేజ్ మేకింగ్
Please Subscribe : tmedia.net.in

సంపుటి : 6 | సంచిక : 247 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 28-04-2024 | పేజీలు : 2



# ఇద్దరు మంత్రుల మధ్య పోటీ

## -ఆసక్తికరంగా మారిన లోక్‌సభ ఎన్నికలు
## -మెజారిటీపై మంత్రు ల సవాళ్లు ప్రతి సవాళ్లు.

**టి మీడియా, ఏప్రిల్ 27, నల్లగొండ:**సాధారణంగా ఎన్నికల్లో పోటీ అంటేనే పార్టీల మధ్య ఉంటుంది. గెలుపు కోసం పార్టీల అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతారు. కానీ ఆ జిల్లాలో మాత్రం పార్లమెంట్ ఎన్నికల వేళ ఇద్దరు మంత్రుల మధ్య పోటీ నెలకొంది. ఇక్కడ పార్టీల మధ్య కంటే ఇద్దరు మంత్రుల మధ్య పోటీగా ఆ పార్టీ భావిస్తోంది. దీంతో ఆ మంత్రులకు పార్లమెంటు ఎన్నికలు సవాల్ గా మారాయి. ఆ టార్గెట్ కోసం మంత్రులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఏదా జిల్లా.. ఎవరా మంత్రులు..? అయితే మంత్రుల మధ్య ఉన్న పోటీ ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.ఉమ్మడి నల్లగొండ జిల్లా అంటేనే కాంగ్రెస్‌కు కంచుకోట. రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ ఉద్దండులంతా ఈ జిల్లా నుండే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో హేమ హేమీలైన సీనియర్ నేత జానారెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్, మాజీ మంత్రి దామోదర్ రెడ్డిలు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందినవారే. అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించి పూర్వవైభోవాన్ని చాటుకుంది.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు మంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ హవా కొనసాగినా, నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ జయ కేతనం ఎగరవేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో లభించిన విజయంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఈ ఎన్నికల్లో రెండు పార్టీలకు డిపాజిట్లు దక్కకుండా జిల్లా అగ్రనేతలు పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.సిట్టింగ్ స్థానాలను కాపాడుకోవడం కాంగ్రెస్‌కు పెద్ద కష్టమేమీ కాదు. కానీ నల్లగొండ, భువనగిరి స్థానాల్లో సాధించే మెజారిటీ పైనే కాంగ్రెస్ దృష్టి సారించింది. రెండు చోట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు తెస్తామని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి మూడు లక్షల మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి.. టార్గెట్ పెట్టగా, నాలుగు లక్షలతో గెలిపిస్తామని కోమటిరెడ్డి బ్రదర్స్ అన్నారు. దేశంలో నల్గొండ ఎంపీ సెగ్మెంట్ అత్యధిక మెజార్టీ సాధిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దీంతో రెండు పార్లమెంటు స్థానాల్లో సాధించే మెజారిటీపై ఇద్దరు మంత్రులు పోటీ పడుతున్నారు. రెండు స్థానాల్లో మెజార్టీ పైనే మంత్రులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురు కుంటున్నారు.నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం.. ఆది నుంచి కమ్యూనిస్టులు ఆ తర్వాత కాంగ్రెస్ కు కంచుకోటగా ఉంది. ఇక్కడి నుంచి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ బోణీ చేయలేదు. నల్గొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా సీఎం రేవంత్ సన్నిహితుడు, సీనియర్ నేత జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డిని బరిలో నిలిపింది. బీఆర్ఎస్ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీలో ఉన్నారు. నల్లగొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరింటిని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక్కడ ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ప్రాతినిధ్యం వహిస్తున్న హుజూర్ నగర్, కోదాడ, రఘువీర్ రెడ్డి సోదరుడు గెలిచిన నాగార్జునసాగర్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలిచిన నల్లగొండ, సూర్యాపేట మినహా కాంగ్రెస్ గెలిచిన మిర్యాలగూడ, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ పార్లమెంట్ సెగ్మెంట్ లోనే ఉన్నాయి. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.

### రావి నారాయణరెడ్డి రికార్డు బ్రేక్ చేస్తారా..?

1952లో సార్వత్రిక ఎన్నికల్లో రావి నారాయణ రెడ్డికి 2,72,280 మెజార్టీ వచ్చింది. ఈయన భువనగిరి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఈ ఎన్నికల్లో దేశంలో తొలి ప్రధాని నెహ్రూకు కంటే రావి నారాయణరెడ్డికి వచ్చిన మెజార్టే ఎక్కువ. ఆ తర్వాత మళ్లీ 2009లో నల్గొండ ఎంపీ సెగ్మెంట్లో గుత్తా సుఖేందర్రెడ్డికి 1,52,982 ఓట్ల మెజార్టీ రాగా, 2014 లో 1,93,156 ఓట్ల మెజార్టీ వచ్చింది. చాలెంజ్ గా తీసుకున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి..ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పార్టీ సమావేశాలను నిర్వహించారు. మెజారిటీకి ఉత్తమ్ వ్యూహ రచనకు పదును పెడుతున్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో నల్గొండ ఎంపీ సెగ్మెంట్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని, అదే స్పీడ్ తో దేశంలోనే నల్గొండ పార్లమెంట్ లో భారీ మెజార్టీ సాధించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### మెజారిటీపై మంత్రుల సవాళ్లు ప్రతి సవాళ్లు.

ఇక భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం వస్తే.. ఇక్కడి నుంచి సీఎం రేవంత్ సన్నిహితుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి బరిలో ఉన్నారు. బిజెపి నుండి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీఆర్ఎస్ నుండి క్యామ మల్లేష్ బరిలో ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కు బ్రాండ్ ఇమేజ్ ఉంది. జిల్లాలో నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, భువనగిరి,ఆలేరు, తుంగతుర్తి లతోపాటు ఇబ్రహీంపట్నం, జనగామ నియోజక వర్గాల్లో కూడా బలమైన క్యాడర్ ఉంది. ఇక్కడ అభ్యర్థి ఎవరైనా గెలుపోటములను శాంచించే సత్తా వీళ్లకుంది.భువనగిరి పార్లమెంట్ స్థానం నుంచి 2014 ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎంపీగా గెలిచారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడి నుంచి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా విజయం సాధించారు. ఈ పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో జనగామ మినగా మిగిలిన ఆరు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ గా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దేశంలోనే అత్యధిక మెజార్టీ సాధిస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శపథం చేశారు. మాకు ఏ పార్టీతో పోటీ లేదని, మెజరిటీలో నల్లగొండ కాంగ్రెస్ తోనే పోటీ అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇక్కడి నుండి నాలుగు లక్షల మెజార్టీ సాధించాలని, ఆ బాధ్యత తమ్ముడు రాజగోపాల్ రెడ్డి పైనే ఉందని ఆయన అన్నారు.ఇక్కడ పార్టీల మధ్య జరుగుతున్న పోటీ కంటే నల్గొండ వర్సెస్ భువనగిరి మధ్య జరుగుతున్న పోటీగానే కాంగ్రెస్ భావిస్తోంది. దీంతో ఇద్దరు మంత్రులకు రెండు స్థానాల్లో మెజారిటీ సవాల్ గా మారింది.

# కాంగ్రెస్ - సీపీఎం మధ్య కుదిరిన దోస్తీ..

## - భువనగిరి మినహా అన్నిచోట్ల మద్దతు

**టి మీడియా, ఏప్రిల్ 27,హైదరాబాద్:** తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై సీపీఎం నేతలతో చర్చించామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వీరయ్యతోపాటు పలువురు కీలక నేతలు సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా.. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతుపై చర్చించారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను కోరినట్లు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డిపార్లమెంట్ ఎన్నికల పొత్తుపై తెలంగాణ కాంగ్రెస్ ప్రయత్నాలు ఫలించాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి నడిచేందుకు కామ్రేడ్స్ సిద్ధమయ్యారు. ఇండియా కూటమిలో భాగమైన సీపీఐ, సీపీఎంను టీ.కాంగ్రెస్ నేతలు మద్దతు కోరారు తెలంగాణలో బీజేపీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్‌తో కలిసి నడుస్తామని లెఫ్ట్ పార్టీలు ప్రకటించాయి. అయితే.. ఒక పార్లమెంట్ స్థానంలో మాత్రం షరతులు వర్తిస్తాయంటున్నారు సీపీఎం నేతలు.తెలంగాణలోని తాజా రాజకీయ పరిణామాలపై సీపీఎం నేతలతో చర్చించామన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, వీరయ్యతోపాటు పలువురు కీలక నేతలు సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా.. పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతుపై చర్చించారు. భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలను కోరినట్లు చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎన్నికల్లో మద్దతుకు బదులుగా సీపీఎం నేతల ముందు కొన్ని రాజకీయ ప్రతిపాదనలు పెట్టామన్నారు.సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో కీలక రాజకీయ అంశాలపై చర్చించామన్నారు తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. భువనగిరి పార్లమెంట్ స్థానంలో మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ కోరగా.. దానికి తాము అంగీకరించలేదని చెప్పారు. భువనగిరి సీటు విషయంలో సందిగ్ధం ఉన్నప్పటికీ.. మిగతా 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు సీపీఎం మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు తమ్మినేని వీరభద్రం.తెలంగాణ



అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేక స్ట్రాటజీలతో ముందుకెళ్ళి తెలంగాణ కాంగ్రెస్ సక్సెస్ అయ్యింది. ఇప్పుడు అవే స్ట్రాటజీలను పార్లమెంట్ ఎన్నికల్లోనూ అమలు చేయబోతోంది. దానిలో భాగంగా.. సీపీఐ, సీపీఎంతో పొత్తు చర్చలు జరిపింది కాంగ్రెస్. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీపీఐ, సీపీఎం ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఆ తర్వాత.. ఇరు పార్టీల నేతలు పొత్తులకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతుపై హైదరాబాద్‌లో సీపీఎం నేతలతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. సీపీఐ, సీపీఎం నేతలను కూడా ప్రత్యేకంగా ఆహ్వానించడంతో మూడు పార్టీల నేతలు ఈ ఎన్నికల్లో మద్దతుపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పనిచేయాలని మూడు పార్టీల నేతలు డిసైడ్ అయ్యారు. బీజేపీని తెలంగాణలో అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తామని సీపీఐ, సీపీఎం పార్టీ నేతలు వెల్లడించారు.




# చాపర్‌లో కింద పడిపోయిన దీదీ..

**టీ మీడియా,ఏప్రిల్ 27, దుర్గాపూర్ :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం దుర్గాపూర్‌లో హెలికాప్టర్ ఎక్కిన తర్వాత గాయపడ్డారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుర్గాపూర్‌లో ప్రచారానికి వెళ్లారు ఆమె. ప్రచారం ముగించుకుని తిరుగుపయనంలో హెలికాప్టర్ ఎక్కి తన సీటులో కూర్చోబోతుండగా కాలుజారి చాపర్‌లో పడిపోయారు. ఉన్న పళంగా కిందపడిపోవడంతో ముఖ్యమంత్రికి భద్రతా సిబ్బంది సహాయం అందించారు. దుర్గాపూర్ ప్రచారం తరువాత ఆమె అసన్సోల్‌కు ప్రయాణాన్ని కొనసాగించారు. అయితే హెలికాప్టర్‌లో కూర్చుంటున్న సమయంలో ఆమె కిందపడిపోవడంతో దీదీకి గాయాలైనట్టు తెలుస్తోంది. వెంటనే మమతను ఆస్పత్రికి తరలించారు భద్రతా సిబ్బంది. అంతకు ముందు తన నివాసంలో వ్యాయామం చేస్తున్న క్రమంలో కూడా దీదీ కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. అయితే గతంలో ఇలాగే అసెంబ్లీ ఎన్నికల సమయంలో మమతా బెనర్జీ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె వీల్ ఛైర్ పైనే కూర్చొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాజాగా మమతా బెనర్జీ కింద పడిపోవడంపై ఆమె అభిమానుల్లో కొంత ఆందోళన కనిపిస్తోంది.

# వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదల..

## -చేసేది స్పష్టంగా ప్రజలకు చెప్పే అజెండా



**టి మీడియా, ఏప్రిల్ 27,తాడేపల్లి:** వైఎస్‌ఆర్‌సీపీ మేనిఫెస్టోను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేశారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం దాకా అమలు చేయడం జరిగిందన్నారు జగన్. మేనిఫెస్టోను పవిత్ర బైబిల్, ఖురాన్, భగవద్గీతగా భావించి అమలు చేస్తున్నామన్నారు. ఇతర పార్టీల్లాగా అలవికాని హామీలు, ఆచరణ సాధ్యం కాని పథకాలకు తమ మేనిఫెస్టోలో చోటు లేదన్నారు జగన్. అక్కాచెల్లెమ్మలకు, అవ్వాతాతలకు, రైతులకు, కార్మికులు, యువత, విద్యార్థులకు మేనిఫెస్టోలో సమాన ప్రాధాన్యత కల్పించామన్నారఉన్న పథకాలకు కొనసాగిస్తూ ఇచ్చే నిధుల పెంచుతూ, సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసేలా మేనిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. అమ్మఒడి, పెన్షన్లు, రైతు భరోసా, చేదోడు నిధులను పెంచారు. అలాగే యువతకి ఉపాధి అవకాశాలపైనా ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. అమలు చేయలేని హామీలిచ్చి ఆపేసేకంటే.. చేసేది స్పష్టంగా ప్రజలకు చెప్పే అజెండాతో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని ఒమ్ముకాకుండా అన్ని వర్గాలు అదరించేలా మేనిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో ఒక్క హామీ అన్న అమలు చేశారా? అని జగన్ ప్రశ్నించారు. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. గతంలో ఉన్న రుణమాఫీ, డ్వాక్రా రుణాలను చంద్రబాబు ఎగ్గొట్టారన్నారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని, ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ లాంటివి సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకువస్తామని అబద్ధాలు చెప్పారన్నారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు? రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని సీఎం జగన్ అన్నారు.

